ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆరోగ్యకరమైన జీవనశైలికి , మానవ సమాజ సమగ్రాభివృద్ధికి యోగ, ఆయుర్వేదం, అందిస్తున్న అమూల్యమైన సేవలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు.

2. కర్ణాటకలోని ఉడుపిలో ఆకాశవాణి నూతన 1-కిలోవాట్ ఎఫ్ఎం ట్రాన్స్‌మిటర్‌ను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు.

3. ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ పై కేంద్ర ప్రభుత్వం నిషేధాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ... కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

4. మౌంట్ మౌంగనుయ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న నాలుగో వన్డే క్రికెట్ మ్యాచ్ లో భారత్ కు 334 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేషించింది.

PM VISIT KARNATAKA:

బెంగళూరు వేదికగా జరిగిన స్వామి వివేకానంద యోగ అనుసంధాన సంస్థాన స్వర్ణోత్సవాలు, ప్రముఖ రచయిత , పండితులు హెచ్.వి. శేషాద్రి శత జయంతి వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్-వ్యాస స్వర్ణోత్సవ పరిపాలనా భవనానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. అలాగే కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేయబోయే ఎస్-వ్యాస ఆఫ్-క్యాంపస్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభించా రు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవనశైలికి, మానవ

సమాజ సమగ్రాభివృద్ధికి ఆయుర్వేదం , యోగాలు అందిస్తున్న అమూల్యమైన సేవలను కొనియాడారు. యోగ, ఆయుర్వేదాల ప్రాముఖ్యత ద్వారా ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు , మన సంప్రదాయ విజ్ఞానం వైపు చూసేలా ఆసక్తిని రేకెత్తించాయని పేర్కొన్నారు.

PM--KARNATAKA-YOGA

NSD

VAISHNAW - AKASHVANI FM

కొంకణ్, తీర ప్రాంత కర్ణాటకలో రైల్వే మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో ఆకాశవాణి నూతన ఎఫ్ఎం ట్రాన్స్‌మిటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... కొంకణ్ రైల్వే లైన్ మొత్తాన్ని డబ్లింగ్ చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, దీనిని దశలవారీగా పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. తీర ప్రాంత అభివృద్ధికీ అవసరమైన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదం తెలిపారని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఇప్పటికే 10 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రెండు సొరంగాలు, పలు రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ఉడుపిలో ఎఫ్ఎం ట్రాన్స్ మిటర్ ప్రారంభం జిల్లాలో పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సేవలను విస్తరించడంలో ఒక మైలురాయని అన్నారు.

NSD

IITF

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 45వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ (IITF) 2026 ఈరోజు ప్రారంభం కానుంది. ఈ ఏడాది సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడం, నూతన ఆవిష్కరణలను ప్రదర్శించడం, భారతదేశపు ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పడం అనే మూడు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ జావెద్ అష్రఫ్ తెలిపారు. ఈ ప్రదర్శనలో ఈనెల 14 నుంచి 18 వరకు నిర్వహించే వ్యాపార పని దినాల్లో వ్యాపార వర్గాల వారికి, వాణిజ్య సందర్శకులకు

బిజినెస్-టు-బిజినెస్ నెట్‌వర్కింగ్‌కు అపారమైన అవకాశాలు లభిస్తాయి. ఆ తర్వాత నవంబర్ 19 నుంచి 27 వరకు సాధారణ ప్రజలు, సందర్శకుల కోసం ఈ మేళాను తెరిచి ఉంచుతారు.

NSD

INDIA - TB

క్షయ వ్యాధి నివారణలో భారత్ మరో కీలక మైలురాయిని సాధించింది. 2015 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు దేశంలో క్షయ మరణాల రేటు 38 శాతం తగ్గినట్లు వెల్లడైంది. ఇది ప్రపంచ సగటు తగ్గుదల రేటు కంటే అధికం కావడం విశేషం. ఈ వ్యాధిని పూర్తిగా రూపుమాపేందుకు భారత్ చేస్తున్న నిరంతర కృషికి ఇది నిదర్శనమని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా విడుదల చేసిన ఒక నివేదికలో క్షయ వ్యాధిగ్రస్తులలో భారత్ 94 శాతం అత్యుత్తమ చికిత్స విజయవంతపు రేటును సాధించింది. జాతీయ క్షయ నివారణ కార్యక్రమం కింద చేపట్టిన ప్రత్యేక చర్యల వల్లే ఈ పురోగతి సాధ్యమైందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కింద ఇప్పటి వరకు 25 కోట్ల మందికి పైగా ప్రజలకు క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

CENTRE- BAN ON IRF

ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ పై కేంద్ర ప్రభుత్వం నిషేధాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఉగ్రవాద నిరోధక చట్టం (UAPA) 1967 కింద తొలిసారిగా 2016 నవంబర్‌లో ఈ సంస్థను చట్టవిరుద్ధమైన సంఘంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ తర్వాత 2021 నవంబర్‌లో ఈ నిషేధాన్ని మరోసారి పొడిగించారు. తాజాగా మరో ఐదేళ్లకు దీనిని పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దేశ భద్రతకు భంగం కలిగించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా, దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీసేలా IRF కార్యకలాపాలు సాగుతున్నాయని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ జాకిర్ నాయక్ చేసిన ప్రసంగాలు , ప్రకటనలు వివిధ మతాల మధ్య శత్రుత్వాన్ని ,

ద్వేషాన్ని పెంచేలా ఉన్నాయని.. దేశ విదేశాల్లోని యువతను ఉగ్రవాద చర్యలకు ప్రేరేపించేలా ఉన్నాయని పేర్కొంది.

NSD

VP - CII SUMMIT

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు విశాఖలో పర్యటిస్తారు. నిన్న ప్రారంభమైన ఈ రెండు రోజుల శిఖరాగ్ర సదస్సును కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహిస్తున్నయి. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి విధానకర్తలు, మంత్రులు, వ్యాపార దిగ్గజాలు, దౌత్యవేత్తలు హాజరయ్యారు. 'వికసిత్ భారత్', 'వికసిత్ ఆంధ్రప్రదేశ్' లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి పెట్టుబడుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం.

NSD

PREZ - SPORTS AWARDS

2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ఈరోజు ప్రదానం చేస్తారు. ప్రముఖ మహిళా బ్యాడ్మింటన్ డబుల్స్ జోడీ త్రిసా జాలీ, పుల్లెల గాయత్రి గోపీచంద్‌తో పాటు వివిధ క్రీడా విభాగాలకు చెందిన మరో 15 మంది క్రీడాకారులు ప్రతిష్టాత్మక 'అర్జున అవార్డు'ను అందుకుంటారు. అథ్లెటిక్స్ విభాగంలో విశేష సేవలందించిన అనుభవజ్ఞుడైన భారత ఫుట్‌బాల్ ఆటగాడు ఇసాయా ఆరుమై నాయగమ్ కు 'అర్జున అవార్డు' ప్రదానం చేస్తారు. శిక్షణా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెటిక్స్ కోచ్ పర్వీర్ సింగ్, బాక్సింగ్ కోచ్ ఛోటే లాల్ యాదవ్, షూటింగ్ కోచ్ నేహా నందకుమార్ చవాన్‌లను 'ద్రోణాచార్య అవార్డు'తో సత్కరిస్తారు. అలాగే, క్రీడలను ప్రోత్సహించడంలో విశేష కృషి చేసిన పూణేలోని 'ఆర్మీ పారాలింపిక్ నోడ్' సంస్థకు 'రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహ్ పురస్కార్' లభించింది.

NSD

REV.-IND-NZ-ODI

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య నాలుగో వన్డే క్రికెట్ మ్యాచ్ మౌంట్ మౌంగనుయ్ వేదికగా జరుగుతోంది. టాస్ గెలిచిన భారత్ ముందుగా కివీస్ ను బ్యాటింట్ కు ఆహ్వానించింది. 50 ఓవర్లలో న్యూజిలాండ్ జట్టు 333 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ విల్ యంగ్ 125 పరుగులతో సెంచరీ చేశారు . టిమ్ సీఫర్ట్ 58 పరుగులు , ఫిన్ అలెన్ 41 పరుగులతో రాణించారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 2, గుర్నూర్ బ్రార్ 2, ఆకిబ్ నబి 2, అర్ష్‌దీప్ సింగ్, నమన్ ధీర్ ఒక్కో వికెట్ తీశారు.

NSD

SHAILESH::LAXMI DP-I 13.11.2026

PM-KARNATAKA

Prime Minister Narendra Modi graced the golden jubilee celebration of Swami Vivekananda Yoga Anusandhana Samsthana and centenary commemoration of writer and scholar H V Sheshadri in Bengaluru today.

On this occasion, he laid the foundation stone of the Golden Jubilee Administrative Block and launched the S-VYASA Off-Campus at Thiruvananthapuram in Kerala. He also addressed a large gathering.

The PM spoke about Ayurveda and Yoga contribution towards healthy life style and holistic development of human society. He said that Yoga and Ayurveda has awakened the interest of the world towards India and it's traditional wisdom

<>SUDHINDRA/RNU/MAIL/1159 HRS.

SHAILESH::LAXMI DP-I 13.11.2026

DAY VAISHNAW - AKASHVANI FM

Union Minister for Railways, Information and Broadcasting, Ashwini Vaishnaw, has reaffirmed the Centre’s commitment to strengthening railway infrastructure across the Konkan region and coastal Karnataka. Speaking after inaugurating the new 1-kilowatt FM transmitter at Akashvani Udupi, the Minister stated that the doubling of the entire Konkan Railway line is a top priority and will be executed in a phased, step-by-step manner.

Shri Vaishnaw noted that Prime Minister Narendra Modi has been consistently approving key infrastructure projects required for the

development of the coastal belt. He announced that the Railways will prepare a comprehensive master plan for the entire region, adding that work has already begun on 10 Road Over Bridges, two tunnels, and the upgradation of several railway stations.

Expressing appreciation to local Members of Parliament and MLAs for their continuous follow-up on regional development works, the Minister said the inauguration of the Udupi FM transmitter marks an important milestone in expanding public broadcasting services in the district. Following the event in Udupi, Shri Vaishnaw proceeded to Mangaluru to attend a function marking Vande Bharat rail connectivity to Bengaluru.

<>Suhas R/Bangalore/MAIL/1155 HRS.

SHUKLA MP-I 13.11.2026

PREZ - SPORTS AWARDS

President Droupadi Murmu will confer the National Sports Awards 2025 at a ceremony at Rashtrapati Bhavan this morning. India's premier women's badminton doubles pair, Treesa Jolly and Pullela Gayatri Gopichand, along with fifteen other sportspersons from various disciplines, will be conferred the Arjuna Award for outstanding performance in Sports and Games. Veteran Indian footballer Isaiah Arumainayagam will receive the Arjuna Award (Lifetime). Athletics coach Parveer Singh, boxing coach Chhote Lal Yadav and shooting coach Neha Nandkumar Chavan will be honoured with the Dronacharya Award. Meanwhile, the Army Paralympic Node, Pune, will receive the Rashtriya Khel Protsahan Puruskar.

NITIKA/0730

IITF

The 45th India International Trade Fair (IITF) 2026 will be inaugurated at Bharat Mandapam in New Delhi today. Talking to media, Chairman of India Trade Promotion Organisation, Jawed Ashraf said that this year the focus is on three key aspects that are enhancing the visitor experience, showcasing innovations and highlighting India's rich heritage. The fair will host business days from the 14th to 18th of this month, offering opportunities for trade visitors and business-to-business networking. From 19th to 27th November, the fair will open its doors to the general public, families and cultural visitors**.**

SHUKLA :: JAIRAJ MP-I 13.11.2026

VP - CII SUMMIT

Vice-President C. P. Radhakrishnan will visit Visakhapatnam in Andhra Pradesh today to address the valedictory session of the 31st edition of the CII Partnership Summit. The two-day summit, which began yesterday, is being held under the theme "Navigating the New World Order: Trade, Technology, Trust and Thought Leadership". Jointly organised by the Union Ministry of Commerce and Industry, the Andhra Pradesh government and CII, it has brought together policymakers, ministers, business leaders and diplomats from several countries. The summit aims to strengthen global investment partnerships and support the goals of Viksit Bharat and Viksit Andhra Pradesh.

ALLU MURALI/VIJAYAWADA/ MAIL/0716

SHUKLA MP-I 13.11.2026

SHUKLA MP-I 13.11.2026

INDIA - TB

India has achieved significant milestone in its fight against tuberculosis (TB), recording a 38 percent reduction in TB mortality since 2015. This is higher than the global reduction of 35 per cent, reflecting the country's sustained efforts towards eliminating the disease. According to the World Health Organization's Global Tuberculosis Report 2026, released yesterday, India has also achieved an impressive 94 per cent treatment success rate among patients suffering from tuberculosis. Health and Family Welfare Ministry said that the progress reflects the impact of intensified interventions under the National TB Elimination Programme (NTEP), including proactive case finding including use of AI enabled X-rays, rapid diagnostics, prompt treatment initiation, differentiated TB care and nutritional support. The Ministry said that under the TB Mukt Bharat Abhiyaan over 25 Crore people have been brought under intensified screening.

NITIKA/0650

SHAILESH DP-I 13.11.2026

CENTRE- BAN ON IRF

The Centre has extended the ban on the Islamic Research Foundation (IRF) for another five years. The Ministry of Home Affairs has issued a gazette notification in this regard. IRF was first declared an unlawful association under the Unlawful Activities (Prevention) Act, 1967 by the Government in November 2016. The ban was subsequently

extended in November 2021. The Home Ministry said that IRF has been indulging in activities, which are prejudicial to the security of the country and have the potential of disturbing peace and communal harmony and disrupting the secular fabric of the country. It also cited speeches and statements made by the Foundation's founder and President Dr Zakir Naik, saying that they promoted enmity and hatred among different religious communities and inspiring youths of a particular religion in India and abroad to commit terrorist acts. The notification further stated that the government considers it necessary to curb the organization’s activities to prevent the spread of anti-national sentiments.

SHIVANG/ANAND/ 1104 HRS